# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

గురువారం | 23 అక్టోబర్ 2025 | పేజీలు 8


# సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ.. దొరికితే కోర్టుకు వెళ్లాల్సిందే





**హైదరాబాద్ పెన్ పవర్:** సిటీలో సెల్ ఫోన్ డ్రైవింగ్‌పై నజర్‌పెట్టారు కొత్త సీపీ సజ్జనార్. సీపీ ఆదేశాల మేరకు వారం రోజులుగా ట్రాఫిక్ పోలీసులు సిటీ మొత్తం స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై చర్యలు తీసుకుంటున్నారు. సెల్ ఫోన్‌చూస్తూ, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తున్నారు ట్రాఫిక్ పోలీసులు. ఇప్పటివరకు 3500 కేసులు నమోదు చేశారు. కొందరు డ్రైవింగ్ చేస్తూ రీల్స్, సినిమాలు, క్రికెట్ మ్యాచ్ లు చూస్తున్నారు. ఫోన్లు, మినీ టీవీలతో డ్రైవింగ్‌పై కాన్సంట్రేషన్ పోతుంది. సెల్ ఫోన్ మాట్టాడినప్పుడు డ్రైవర్ అటెన్షన్ డైవర్ట్?అవుతుంది. సెల్ ఫోన్ డ్రైవింగ్‌తో రోడ్డు ప్రమాదాలు జరిగే ఛాన్స్ ఎక్కువగా ఉందన్నారు ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్. వారం నుంచి 3600 సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశాం.. సెల్ ఫోన్ డ్రైవింగ్ లో పట్టుబడితే కోర్టు వెళ్లాల్సిందేనన్నారు. కోర్టు తీర్పును బట్టి చర్యలు తీసుకుంటామన్నారు డీసీపీ శ్రీనివాస్

# తెలంగాణలో RTA చెక్ పోస్టుల రద్దు చాలా పెద్ద నిర్ణయం

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టులను తక్షణమే మూసివేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీఏ చెక్ పోస్టుల రద్దు చాలా పెద్ద నిర్ణయమని పేర్కొన్నారు. చెక్ పోస్టుల విషయంలో మరింత పారదర్శకత తీసుకొస్తామని.. ఇందులో భాగంగానే ప్రస్తుతమున్న ఆర్టీఏ చెక్ పోస్టులను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆర్టీఏ కార్యాలయంలో సిమ్యులేటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రవాణా వ్యవస్థలో ఏఐ సేవలు మరింత వినియోగిస్తామని స్పష్టం చేశారు.

-2 లో








## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్

# జీ ప్లస్1కు ప్రభుత్వం అనుమతి

**హైదరాబాద్ పెన్ పవర్:**పట్టణ ప్రాంతాల్లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పట్టణ ప్రాంతాల్లో జీ ప్లస్ 1 పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. బుధవారం (అక్టోబర్ 22) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై చర్చించారు. పట్టణ ప్రాంతాల్లో ఇరుకు స్థలాలు ఉన్నవారికి జీ ప్లస్ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు.

-2 లో

# వందేళ్ల అవసరాలకు తగ్గట్టుగా ఉస్మా'నయా'

- రెండేళ్లలో కొత్త భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- వివిధ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ
- పనుల తీరుపై తరచూ క్షేత్ర స్థాయిలో తనిఖీ
- ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్ పెన్ పవర్**రానున్న వందేళ్ల అవసరాలకు తగ్గట్టుగా ఉస్మానియా నూతన ఆసుపత్రి భవనాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భవన నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో బుధవారం ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలి. అందుకు అనుగుణంగా గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలి. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు.. స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలి. భవనం వేగంగా పూర్తవడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్‌ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై.. సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలి. ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక.. అక్కడి బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు ముందస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలి. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో ఆసుపత్రులు, వైద్య కళాశాలల నిర్మాణాల పర్యవేక్షణకు ఒక్కో అధికారి చొప్పున నియమించాలి. ప్రతి నిర్మాణాన్ని నియమిత అధికారి నిరంతరం పర్యవేక్షించేలా పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలి. వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలి"

-2 లో

## మేడ్చల్ జిల్లా పోచారంలో

# కాల్పుల కలకలం

**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ జిల్లా పోచారంలో కాల్పులు కలకలం సృష్టించాయి. యమ్నాంపేట కిట్ ఇండస్ట్రీ వెనకాల ఉన్న వెంచర్ లో ప్రశాంత్ సోనూ సింగ్ అనే వ్యక్తిపై కాల్పులు జరిపి పరారయ్యాడు ఇబ్రహీం అనే వ్యక్తి. గాయాలైన సోనూ సింగ్ గాయాలతో వెంచర్ నుంచి బయటకు వచ్చి కింద పడిపోవడంతో హొటల్ దగ్గర ఉన్న స్థానికులు

-2 లో







## మేడ్చల్ జిల్లా పోచారంలో కాల్పుల కలకలం

- మొదటి పేజి తరువాయి

పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. గాయాలైన సోనూ సింగ్ ను ముందస్తుగా ఉప్పల్ శ్రీకర హాస్పిటల్ కి తరలించారు. సోనూ సింగ్ బాడీలో రైట్ సైడ్ రిబ్స్ లో బులెట్ ఉండడంతో మళ్లీ సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ కి తరలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. అసలు ఇద్దరి మధ్య గొడవ ఎందుకు జరిగింది. రియల్ ఎస్టేట్ గొడవలా ఇంకా ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు . రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితుడు బహదూర్ పురాకి చెందిన రౌడీ షీటర్ ఇబ్రహీంగా గుర్తించామని..అతడి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

## వందేళ్ల అవసరాలకు తగ్గట్టుగా ఉస్మా'నయా'

- మొదటి పేజి తరువాయి

అని ఆదేశించారు. సీఎం ముఖ్యకార్యదర్శులు శ్రీనివాసరాజు, శేషాద్రి, కార్యదర్శి మాణిక్‌రాజ్, వైద్యశాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ, రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ, డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సీపీ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్ జీ ప్లస్1కు ప్రభుత్వం అనుమతి

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో కనీసం 30చ.గ. విస్తీర్ణంలో జీప్లస్-1 నిర్మాణానికి అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే జీవో 69 విడుదల చేశామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం లబ్దిదారులకు దశల వారీగా రూ.5 లక్షలు ఇస్తామన్నారు.

## తెలంగాణలో RTA చెక్ పోస్టుల రద్దు చాలా పెద్ద నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

బుధవారం (అక్టోబర్ 22) రవాణా శాఖపై సంబంధిత అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ఏ విధంగా ఉందో అందరం చూస్తున్నామని.. అలాంటి పరిస్థితి హైదరాబాద్?కు రావొద్దని అన్నారు. ప్రజలు సహకరిస్తేనే ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు, ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని.. రూల్స్ అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీలు ఇస్తున్నామని.. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వాహనాల స్క్రాపింగ్ విషయంలో కొత్త పాలసీ తీసుకొస్తున్నామని చెప్పారు. వాహనాల స్క్రాపింగ్?ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు యోచిస్తున్నామన్నారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**సిద్దిపేట: పెన్ పవర్:**అమర పోలీసు వీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం.

అమరుల త్యాగఫలం వలనే మనం ఈరోజు స్వేచ్ఛ స్వతంత్రంగా జీవిస్తున్నాం.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే, కార్యక్రమాల్లో భాగంగా పోలీస్ కమిషనర్ ఎస్ యం. విజయ్ కుమార్, ఆదేశానుసారం పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో లో ఓపెన్ హౌస్ కార్యక్రమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.




సిద్దిపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 450 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సిహెచ్. కుషాల్కర్, స్వయంగా పిల్లలకు పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు. బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ మాట్లాడుతూ. పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు మరియు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా ఆయుధాల గురించి తదితర అంశాల గురించి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు, ఉత్సవంగా విద్యార్థులు పాల్గొన్నారు మరియు సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో మరియు జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వీడియో ఆడియో రూపంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ రూమ్ లో ఉన్న సీసీ కెమెరాలను వాటి వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించడం జరిగింది. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు కమ్యూనికేషన్ విహెచ్ఎఫ్ సెట్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నమూనా డయాగ్రామ్ వేసి రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి మరియు జీబ్రాలయం తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు ప్రసాద్, రాజేష్, ఇన్స్పెక్టర్లు మల్లేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మొగిలి, రామకృష్ణ, సైదా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్ఐలు మహేష్, బాలకృష్ణ, రంజిత్, శరత్, మరియు కమిషనర్ కార్యాలయంలో పనిచేసే వివిధ విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమరం భీమ్ జయంతి

**హైదరాబాద్ పెన్ పవర్:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, గోమంగి మండల సాధన సమితి నాయకులు కూడ బొంజు బాబు, సల్లంగి ఉమామహేశ్వరరావు, కాతారి సురేష్ కుమార్, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు వంతల నాగేశ్వరరావు లు మాట్లాడారు. కొమరం భీమ్ 1901 అక్టోబర్ 22న తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా, సంకేపల్లి గ్రామంలో గోండ్ తెగకు చెందిన దంపతులకు జన్మించారు. అతను నిజాం పాలనపై "జల్, జంగల్, జమీన్" (నీరు, అడవి, భూమి) నినాదంతో పోరాడిన ఆదివాసీ విప్లవ వీరుడు. నిజాం అధికారాలకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన ఆయన, 1940లో సాయుధ పోలీసుల చేతిలో హత్యకు గురయ్యారు.

నిజాం పాలనపై తిరుగుబాటు నిజాం పాలనలో ఆదివాసీలపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించారు. పశువుల కాపర్లపై విధించిన అన్యాయమైన పన్నులకు వ్యతిరేకంగా , భూమికోసం, విముక్తి కోసం, కొమురం భీమ్ పోరరాడరని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సిపిఐ మండల కార్యదర్శి చంటిబాబు, గోమంగి మండల సాధన సమితి నాయకులు సల్లంగి కొండలరావు, బట్టి బాలాజీ, చల్లంగి చంటిబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంతల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ - ఆస్ట్రేలియా వాణిజ్యంలో ఆంధ్రప్రదేశ్ కీలకపాత్ర

**హైదరాబాద్ పెన్ పవర్:**బ్రిస్బేన్ లోని భారత రాయబార కార్యాలయంలో నిర్వహించిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశానికి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సమావేశంలో భారత కాన్సులేట్ జనరల్
(బ్రిస్బేన్) నీతూ ఎం.భాగోటియా
, ఆస్ట్రేలియా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ (%ూ×దీజ%) ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...
భారత్-ఆస్ట్రేలియాల నడుమ స్నేహపూర్వక
ద్వైపాక్షిక వాణిజ్యం కొనసాగుతోందని తెలిపారు. భారత్ నుంచి ఆస్ట్రేలియాకు కీలకమైన ఎగుమతుల్లో శుద్ధి చేసిన పెట్రోలియం, ఔషధాలు, ఇంజనీరింగ్ వస్తువులు, విద్యుత్ యంత్రాలు, వస్త్రాలు, ఆభరణాలు, వ్యవసాయఉత్పత్తులు ఉండగా, ఇందులో ఆంధ్రప్రదేశ్ ప్రముఖ పాత్ర పోషిస్తోందని చెప్పారు. 2022 డిసెంబర్ లో అమలులోకి వచ్చిన ఆస్ట్రేలియా-భారత్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ ట్రేడ్ అగ్రిమెంట్



ఇరుదేశాల నడుమ వాణిజ్య సంబంధాలకు గేమ్ ఛేంజర్ గా మారింది. 2020-21 ఇరుదేశాల నడుమ వస్తు వాణిజ్యకార్యకలాపాలు %వి%12.2 బిలియన్ డాలర్లు ఉండగా, 2024-25 నాటికి దాదాపు రెట్టింపు అయి %వి%24.10 బిలియన్ డాలర్లకు చేరాయి.
ఆంధ్రప్రదేశ్ లో విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోనిప్రజాప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అమలు చేస్తోంది. ఫలితంగా గత 16నెలల కాలంలో ఏపీకి రూ.10లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయి. ఇటీవల
గూగుల్ సంస్థ విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో ఏఐ హబ్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఇది భారతదేశ చరిత్రలో అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా ఉంది. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ.1.35 లక్షల కోట్లతో
అనకాపల్లి సమీపంలో దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ నిర్మించబోతోంది. ప్రస్తుతం భారత్ లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గేట్ వేగా మారింది. ఏపీలో పరిశ్రమదారుల కోసం సులభతరమైన పాలసీలను రూపొందించి అమలుచేస్తున్నాం. వచ్చేనెల 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్ట్ నర్ షిప్ సమ్మిట్ %-% 2025కి హాజరై ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్న పారిశ్రామిక పాలసీలు, ప్రోత్సాహకాలు, అందుబాటులో ఉన్న మౌలికసదుపాయాలను తెలుసుకోవాల్సిందిగా ఆస్ట్రేలియా పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టండి

## దిగ్గజ సంస్థ 'ఒరికా'కు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

## ఆస్ట్రేలియాలో సీఈఓ సంజీవ్ గాంధీతో ప్రత్యేకంగా భేటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలోనే పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్న దిగ్గజ సంస్థ 'ఒరికా'
ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఆ దేశ పర్యటనలో భాగంగా బుధవారం మెల్‌బోర్న్‌లో పారిశ్రామిక పేలుడు పదార్థాల తయారీ, మైనింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తదితర రంగాల్లో అంతర్జాతీయ అగ్రగామిగా ఉన్న ఆ సంస్థ సీఈఓ, ఎండీ సంజీవ్ గాంధీ, ఇతర ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణలో 'ఒరికా' ప్రస్తుత కార్యకలాపాలు, భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.'ఇన్నోవేషన్, టెక్నాలజీ హబ్‌లను ఏర్పాటు చేసేందుకు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణ వైపు చూస్తున్నాయి. జీసీసీలు, పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రం అత్యంత అనుకూలం. పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించేప్రగతిశీల విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ఎకో సిస్టమ్, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం అందుబాటులో ఉంది' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు కంపెనీ ప్రతినిధులకువివరించారు. ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్, సస్టెయినబిలిటీ, మాన్యుఫాక్చరింగ్, మైనింగ్ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని ఆహ్వానించారు. 'పరిశ్రమలఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవ, అమలు చేస్తున్న ప్రోత్సాహకర, ప్రగతిశీల విధానాలు అభినందనీయం. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న జీసీసీలో డిజిటల్ ఇంజనీరింగ్,ఆటోమేషన్, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ తదితర రంగాల్లో 600 మంది హై స్కిల్డ్ నిపుణులకు ఉద్యోగాలు కల్పించాం. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. తెలంగాణలో కార్యకలాపాల విస్తరణ, వివిధ రంగాల్లో
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఒరికా సంస్థ సీఈఓ, ఎండీ సంజీవ్ గాంధీ తెలిపారు. 'ఆస్ బయోటెక్ 2025 ఇంటర్నేషన్ కాన్ఫరెన్స్'లో కీలకోపన్యాసం చేసేందుకుఆస్ట్రేలియాకు విచ్చేసిన మంత్రి శ్రీధర్ బాబును కంపెనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

# నైజాం సర్కారుపై తిరుగుబాటు చేసిన విప్లవ కెరటం కొమురం భీం

**హైదరాబాద్ పెన్ పవర్:**నైజాం సర్కారుపై తిరుగుబాటు చేసిన విప్లవ కెరటం కొమురం భీం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు.రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ల ఆదేశాల మేరకు ఆదివాసి వీరుడు కొమురం భీమ్ జయంతి ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ చిత్రపటానికి పూలమా లవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశి భూషణ్ కాచే, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, జనగామ నర్సింగరావు, మాజీ సర్పంచ్ చంద్రు రాజమల్లు మాట్లాడుతూఈ దేశంలో ఉన్నటువంటి ఆదివాసుల హక్కుల కోసం వారి స్వేచ్ఛ స్వతంత్రాల కోసం ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, దౌర్జన్యంగా ఎదిరించి ఆదివాసుల హక్కుల కోసం కొమరం భీం పోరాటం చేయడం జరిగిందని అన్నారు. నిజాం పాలనలో ఆదివాసులు పశువులను అడవులలో మేపితే వాటిపైన పన్ను విధించడాన్ని ఆదివాసులందరినీ ఒకదానిపై తీసుకువచ్చి వాళ్ళు ఏదైతే ఆసిఫాబాద్ పరిసరాల్లో జోడేగా గుట్టను కేంద్రంగా చేసుకొని నిజాం సైనికుల పైన కెరీన్ల దాడిని చేసి ఆదివాసుల హక్కుల కోసం వారు స్వేచ్ఛ స్వతంత్రం కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు..ఆ మహానీయుని జయంతి సందర్భంగా స్మరించుకుంటూ, వారి పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



**శ్రీరాంపూర్: పెన్ పవర్:**సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందరయ్య కాలనీలో బుధవారం ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని ఎస్సై ఉపేందర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తోళ్ళ వాగు వద్ద పెట్రోలింగ్‌నిర్వహిస్తున్న సమయంలో బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా, మంచిర్యాలలోని ఎన్టీఆర్ నగర్ కు చెందిన చింతల మోజెస్ అనే వ్యక్తి పిడిఎస్ బియ్యాన్ని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. అతనిపై
కేసు నమోదు చేసి, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# సదర్ వేడుకలకు హాజరయిన ఎమ్మెల్సీ కవిత

**సికింద్రాబాద్.. పెన్ పవర్:**బోయిన్ పల్లి లోని కంసారి బజార్ లో జరిగిన సదర్ వేడుకలకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హాజరయ్యారు.బోయిన్ పల్లి లోని యాదవ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సదర్ వేడుకలకు మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ హాజరయ్యారు. సదర్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యాదవులు పాల్గొని వివిధ ప్రాంతాల నుండి తీసుకువచ్చిన దున్నలతో విన్యాసాలు చేయిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. దున్నలు చేసే విన్యాసాలు చూసేందుకు మహిళలు చిన్నారులు భారీగా తరలివచ్చారు. యాదవుల సాంప్రదాయం ప్రకారం ప్రతి దీపావళి అనంతరం జరిగే సదర్ సమ్మేళనం గొప్ప కార్యక్రమం అని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.

# రామన్న పల్లె వాసి కి జైపూర్ కాలు అందజేత..



**హైదరాబాద్ పెన్ పవర్:**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్న పల్లి కి చెందిన పూరెల్ల రాజయ్య, కు ప్రమాదవశాత్తు తన కుడికాలు కోల్పోయి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో
శ్రీ భగవాన్ మహావీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో అతనికి జైపూర్ ఫుట్ ను అందించడం జరిగింది.
ఆలయఫౌండేషన్ గత పది సంవత్సరాలుగా ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ వరంగల్ జిల్లాలలో విద్యా వైద్యం మరియు ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నామన్నారు. తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు
మారుమూల గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు మరియు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఏజెన్సీ ప్రాంతాలలో ఉచిత కంటి శిబిరాలు వికలాంగులకు ప్రత్యేకంగా క్యాంపు లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.
మధ్యప్రదేశ్ రాష్ట్ర క్యాడర్ లో ఉంటున్న పరికిపండ్ల నరహరి, జన్మభూమి పై సేవ చేయడం చాలా హర్షణీయమని ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత అన్నారు..

# పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...

**హైదరాబాద్ పెన్ పవర్:**
అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి , రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్ గార్లతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.
ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ... రక్తం అనేది జీవితాలను కాపాడడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అక్టోబర్ 21 పోలీసు వారోత్సవాల సందర్భంగా ప్రజల గురించి పోలీసు ఏ విధంగా పనిచేస్తుంది ఏ విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తు కలిసి పనిచేస్తున్నారు అనేది ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ప్రాణాలు అరిప్పించిన వారి త్యాగాలను గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు తమ విధి నిర్వహణలో ప్రజల రక్షణతో పాటు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా, పండగల సమయంలోనైనా ఎల్లవేళలా 24 గంటలు ప్రజల ధన మాన ప్రాణ రక్షణకై పోలీసులు విధులను నిర్వర్తిస్తారని దానితో పాటు ప్రజలకు అత్యవసర సమయంలో, ప్రమాద ఆపద సమయంలో ప్రాణాల రక్షణ కొరకు,
తల సేమియా వ్యాధిగ్రస్తులకు అవసరమైన రక్తం కోసం ఇలాంటి కార్యక్రమంలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. భవిష్యత్తులో ఇక్కడున్న చాలామంది యువత పోలీస్ శాఖ లో పనిచేయడానికి ఇష్టం తో ఆసక్తి తో ప్రయత్నించే వారున్నారు. మీలాంటి యువతను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత పోలీస్ తో కలిసి శాంతిభద్రత పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యేలాగా అందరు కలిసి ఒక నిర్ణయం తీసుకోవాలని, అదేవిదంగా యువత ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సు, రక్షణ, నేరాల నియంత్రణ లో పోలీస్ కి సహకరిస్తూ సమాజాభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల లో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల ను స్ఫూర్తిగా తీసుకొని యువత బాధ్యత గా వ్యవహరిస్తూ ముందుకు వచ్చి పోలీస్ కి సహకరించాలని సూచించారు.
ఈ రక్తదాన శిబిరం లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి రమేష్, సిఐలు ఇంద్రసేనారెడ్డి,
రవీందర్, ఎస్ఐ రమేష్, రామగుండం ఎస్ ఐ సంధ్యారాణి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు నగరానికి చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు అందించనున్నారు.
ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు రమేష్, అనూష, రామగుండం ఎస్సై సంధ్యారాణి అంతర్గం ఎస్ఐ వెంకట్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, జోన్ చైర్మన్ మల్లికార్జున్, రిజియాన్ చైర్మన్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయండి

**హైదరాబాద్ పెన్ పవర్:**పిడుగురాళ్ల పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం సెంటర్లో పిడిఎం ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలు ఆవిష్కరించారు.
ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో పచ్చని వ్యవసాయ భూముల్లో పరిశ్రమలు నిలుపుదల చేయాలని రాష్ట్ర సదస్సు కు సంబంధించి కరపత్రాన్ని పిడియం రాష్ట్ర కమిటీ సభ్యులు కే. శ్రీనివాసరావు తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కే. శ్రీనివాసరావు మాట్లాడుతూ, నెల్లూరు జిల్లా కరేడు ప్రాంతంలో పచ్చని పంట పొలాల్లో ఇండో సోలార్ విద్యుత్ ప్లాటు, శ్రీకాకుళం జిల్లా పలాస లో కార్గో ఎయిర్పోర్ట్ ల నిర్మాణం కోసం వేలాది ఎకరాలు భూములు స్వాధీనం చేసుకొని ఆ కంపెనీలకు స్వాధీనం చేయాలని ప్రభుత్వ ప్రయత్నాలు విరమించుకోవాలని, పరిశ్రమలు ప్రవేట్ వ్యక్తులు కాకుండా నేరుగా ప్రభుత్వమే, ప్రభుత్వ భూములలో చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేగాక ఈనెల 24న ఉదయం 10 గంటలకు విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగే సదస్సు జయప్రదం చేయాలని, ఈ కార్యక్రమంలో ప్రముఖ రైతు నాయకులు, రైతు స్వరాజ్య వేదిక బాధ్యులు వడ్డే శోభనాద్రిశ్వరరావు ప్రారంభిస్తారని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్, పీడియం రాష్ట్ర కార్యదర్శి కే. వెంకటేష్, కార్గో ఎయిర్పోర్ట్ పోరాట కమిటీ కన్వీనర్ కొమర వాసు, పిడియం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటరావు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు అని శ్రీనివాసరావు తెలిపారు.
ఈ సందర్భంగా పిడుగురాళ్లలో కరపత్రాలు ఆవిష్కరించిన వారిలో యు. వెంకటేష్ పిడిఎం సభ్యులు యు. వెంకటేష్ యు.నరసింహారావు, లక్ష్మీ, నరసమ్మ, జానకమ్మ, యు.రాధ అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడికి పూలమాలతో ఘన నివాళి



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశం కోసం ఉరికంబాన్ని అదృష్టం గా భావించిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవకారుడు అష్ ఫాక్వల్లా ఖాన్ జయంతిని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని కే పి జి హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు రఫీ మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థి బృందంతో కలిసి అష్ఫాకుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాల అర్పించి అష్ ఫాక్వల్లా ఖాన్ జై భారత్ మాతాకీ జై జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తితో ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ అష్ ఫాక్వల్లా ఖాన్ ధైర్యం త్యాగం దేశభక్తి నిబద్ధత స్ఫూర్తిదాయకం మాతృభూమి సేవలో స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారితో సాయుధ పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని నమ్మి హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ సంఘంతో రాంప్రసాద్ బిస్మిల్లా తో కలిసి విప్లవాత్మక ప్రణాళికలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాట యోధుడు ఓ నా మాతృదేశమా సదా నీకు సేవ చేస్తూనే ఉంటాను ఉరిశిక్షపడిన జన్మ ఖైదు విధించిన బేడీల నీ నామస్మరణ చేస్తుంటాను అంటూ ఉరిచిచ్చే విధించినప్పుడు తనకు తానే ఉరితాడును ముద్దాడి మెడకు వేసుకున్న నవ యవ్వన పోరాట యోధుడు కాకోరి రైలు దోపిడీలో రాంప్రసాద్ బిస్మిల్లా చంద్రశేఖర్ ఆజాద్ రాజేంద్ర లహరి లతో కలిసి కీలక పాత్ర వహించి 1927 డిసెంబర్ 19న బ్రిటిష్ వారి మరణశిక్షతో అమరవీరుడయ్యాడు వారు గొప్ప మేధావి కవి తన రచనలతో దేశభక్తితో యువకులలో స్వాతంత్ర్య కాంచన రగిలించిన ప్రేరణ వారి జీవిత చరిత్ర నేటికీ స్ఫూర్తినిస్తాయి.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా

## పోలీసులకు వ్యాసరచన పోటీలు:

## పోలీసు కమీషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్: పెన్ పవర్:**కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో బుధవారం నాడు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బందికి రెండు కేటగిరీలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.
కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు జరిగిన ఈ పోటీలలో పోలీస్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సై వరకు గల సిబ్బందికి, పనిప్రదేశంలో లింగ వివక్ష, అనే అంశంపై, ఎస్సై మరియు ఆపై స్థాయి అధికారులకు నేల స్థాయిలో పోలీసింగ్ బలోపేతం చేయడం, అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కమీషనరేట్కు చెందిన అన్ని పోలీసు స్టేషన్లు మరియు విభాగాల నుండి మొత్తం 117 మంది పోలీసులు ఈ పోటీలో పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ చట్ట సవరణ ఫైల్ పై సీఎం రేవంత్ సంతకం

**హైదరాబాద్ పెన్ పవర్:** స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఆ నిబంధనను తొలగించే పంచాయతీరాజ్ చట్ట సవరించే దస్త్రంపై సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేశారు. నేడు మంత్రివర్గ ఆమోదం తర్వాత ఈ ఫైల్ గవర్నర్ వద్దకు వెళ్లనుంది. ఆయన సంతకం తర్వాత ఆర్డినెన్స్ జారీ చేయబడుతుంది. దీని ప్రకారం, వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేసే అవకాశం ఉంటుంది.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ని ప్రారంభించిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్: పెన్ పవర్:** హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో విశాల సహకార పరపతి సంఘం వారిచే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, డైరెక్టర్లు,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. మొక్క జొన్న 2400 రూపాయల కనీస మద్దతు ధర తో వ్యవసాయ మార్కెట్ యార్డు కేంద్రాల్లో కొనుగోలు చేశారు.

# కఠినమైన పాఠ్యాంశాలు నేర్పించేందుకు బుధవారం బోధన

**హైదరాబాద్ పెన్ పవర్:**
విద్యార్థులకు కఠినమైన పాఠ్యాంశాలను నేర్పించేందుకు బుధవారం బోధన కార్యక్రమం ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధవారం అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 9వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బుధవారం బోధనలో ఏదైనా సబ్జెక్టులోని కఠినమైన పాఠాన్ని ఎంచుకొని చదవాలని అన్నారు. శ్రద్ధ అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. బుధవారం బోధన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్య ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ పిల్లలకు కొన్ని సూచనలు చేశారు. కూరలు ఎక్కువగా తినాలని, ఆకుకూరలు, గుడ్లు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఏ ఆహార పదార్థాల్లో ఏ పోషకాలు ఉంటాయని విద్యార్థులను ప్రశ్నిస్తూ వారికి వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏవైనా అవసరాలు ఉంటే వెంటనే కల్పించాలని విద్యాధికారిని ఆదేశించారు. విద్యార్థులు చేతులు కడుక్కునే చోట నల్లాలు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా ఎస్ జి ఎఫ్ అండర్17

**కరీంనగర్ పెన్ పవర్:**
క్రీడలలో చేస్ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని చెస్ ఆడేవారికి మేధస్సు చాలా పదునుగా ఉంటుందని విజయ అవకాశాలు చాలా ఉంటాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి ఎస్ జి ఎఫ్ అండర్ 17 బాల బాలికల చెస్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా చాలా క్రేజ్ ఉన్నదని సృజనాత్మకతతో పాటు మేధస్సు పెరుగుతుందని అభిప్రాయపడుతూ ప్రతి ఒక్కరు ఆడడాన్ని అలవాటుగా చేసుకోవాలని ఈ క్రీడలో పాల్గొనే. వారికి చాలా ఓపికతో పాటు సామర్థ్యం ఉండాలని గుర్తు చేశారు. ఈ క్రీడ ద్వారా విశ్వఖ్యాతిని పొందవచ్చని అందుకు ఉదాహరణ మన భారతదేశంలోని వివిధ చెస్ ప్లేయర్లు అని గుర్తు చేశారు ప్రతి ఒక్కరూ ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటటువంటి వివిధ పోటీలలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటానని సూచించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు సైతం విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించడం చాలా గొప్ప విషయమని వారి క్రీడా సామర్థ్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం క్రీడాలోకానికి గొప్ప అవకాశం అని కొనియాడారు. ప్రారంభం సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని ట్రైల్ గేమ్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్ పి ఈ టి ల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ జీనియస్ ఎస్ అకాడమీ నిర్వాహకులు కొంకటి అనుప్ వివిధ పాఠశాలల ప్రతినిధులు, టీం మేనేజర్లు, పరిశీలకులు, ఆర్బిటర్లు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల 5 వరకు క్రీడాకారులను ఎంపిక చేసి జగిత్యాలలో నిర్వహించబోయే జోనల్ స్థాయిలలో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారని చెప్పారు.

# జి ఏస్ టి తగ్గింపు తో అన్ని వర్గాలకు మేలు




**కరీంనగర్ పెన్ పవర్:**
మోడీ సర్కార్ తీసుకున్న జీఎస్టీ పన్నుల తగ్గింపుతో సబ్బులు పేస్టుల నుండి సిమెంట్ దాక టీవీల నుండి మోటార్ సైకిళ్ళు , కార్లు, ట్రాక్టర్ లు , వరి కోత మిషన్ల ధరలు తగ్గి అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పలు వ్యాపార వాణిజ్య సంస్థలను సందర్శించి జీఎస్టీ అమలు తీరు తెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాల నిర్వాహకులు జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు దుకాణాలను సందర్శించడం పెరిగిందని , అమ్మకాలు మునుపటితో పోలిస్తే పెరిగాయని ధరలు తగ్గడంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ఒక్కో సిమెంట్ బస్తా పై 20 నుంచి 30 రూపాయలు తగ్గినట్టు చాకుంటకు చెందిన సిమెంట్ వినియోగదారుడు ఏముండ మల్లేశం 150 సీసీ స్కూటర్ కొనుగోలు పై జి ఏస్ టి తగ్గింపు తో పదివేల రూపాయలు తగ్గిందని నూతన స్కూటర్ కొనుగోలు చేస్తున్న అనుమాండ్ల చంద్రమౌళి నిత్యావసర సరకులపై నెలకు ఐదు వందల నుండి నుండి వేయి రూపాయలు ఆదా అవుతున్నాయని కిరాణా వినియోగదారుడు హరి ప్రసాద్ లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిఎస్టి తగ్గింపు తో లబ్ధి పొందుతున్న వినియోగదారులకు బిజెపి నాయకులు మిఠాయి తినిపించి శాలువా కప్పి సన్మానించారు. జీఎస్ టి లాభాలు ప్రజలకు అందిస్తున్నందుకు దుకాణాల నిర్వాహకులను సింగిరెడ్డి కృష్ణారెడ్డి అభినందించారు. జి ఏస్ టి చట్టాలు కఠినంగా ఉన్నందున జి ఏస్ టి లాభాలు ప్రజలకు ఖచ్చితంగా అందించ వలసిన బాధ్యత వ్యాపారులు తీసుకోవాలని ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి వాణిజ్య సంస్థలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్, గుండేటి శివ,జిట్ట కుమార్, తాడూరి రామకృష్ణ, గుండె వెంకటేష్ , అర్థవెల్లి శ్రీను, స్వర్గం కళ్యాణ్, గుజ్జేటి శ్రీకాంత్, పెద్ది సాగర్, బొడిగె శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల కష్టాలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉల్లి రైతుల కష్టాలను కూటమి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని వైఎస్ఆర్సిపి పత్తికొండ నియోజకవర్గం అధ్యక్షులు తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. బుధవారం రోజున తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు అప్పులు చేసి ఉల్లి పంటను సాగు చేస్తే సరైన ధర లేక రైతులు కుదేలవుతున్నారని ఆయన తెలియజేశారు. బహిరంగ మార్కెట్లో మాత్రం ఉల్లి ధర కిలో 20 రూపాయలు పలుకుతుంటే మార్కెట్ యార్డ్ నందు కనీస మద్దతు ధరకు కూడా ప్రభుత్వం కొనడం లేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉల్లి పంటను మద్దతు ధరకు కొనడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన తెలియజేశారు. ఉల్లి పంటకు కనీసం మద్దతు ధర 3000 ప్రకటించి కొనుగోలు చేస్తే రైతులకు గిట్టుబాటు అవుతుందని ఆయన తెలియజేశారు. ఉల్లి పంట సాగు చేసిన రైతులకు హెక్టారు 50,000 రూ చొప్పున ప్రభుత్వం పంట నష్ట పరిహారం ప్రకటించిన కూడా నేటికీ ఇంకా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాలేదని ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్క పంటకు మద్దతు ధరలు ప్రకటించినా ఏ పంటను మద్దతు ధరలకు కొనుగోలు చేయడం లేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉల్లి,సజ్జ,టమోటా పంటలకు సరైన ధరలు లేక రైతులు పండించిన పంటను తక్కువ ధరలకు అమ్ముకొని నష్టపోతున్నారని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము ఏర్పడి ఏడాదిన్నర గడచిన టమోటా ప్రాసెసింగ్ యూనిట్ పనులు ప్రారంభం కాలేదని ఆయన తెలియజేశారు. ఈ విధంగా రైతులపై పెనుబారం పడడంతో కోలుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మేల్కొని రైతులను ఆదుకోవాలని వైయస్సార్సీపి పత్తికొండ నియోజకవర్గం ఐటీ వింగ్ అధ్యక్షులు తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు.

# రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వ ఆస్పత్రులపై బురదజల్లుతున్నబిఆర్ఎస్ నాయకులు

**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వ ఆస్పత్రులపై బిఆర్ఎస్ నాయకులు బురదజల్లుతున్నారని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ మండిపడ్డారు. ప్రజలే ప్రతిపక్షాలకు మరోసారి గుణపాఠం చెబుతారని, బస్తీ దవాఖాన్ల ద్వారా ప్రతి రోజూ సుమారు 45 వేల మంది రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని, అన్ని రకాల మెడిసిన్ బస్తీ దవాఖాన్లలో అందుబాటులో ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ నాయకులు బస్తీ దవాఖానల సందర్శనపై రాజ నర్సింహ తన సోషల్ మీడియా ఖాతాలో స్పందించారు. డయాగ్నస్టిక్స్ హబ్స్ ద్వారా బస్తీ దవాఖాన్లకు వచ్చే రోగులకు 134 రకాల టెస్టులు చేయిస్తున్నామని, 24 గంటల లోపల టెస్ట్ రిపోర్టులు రోగులకు అందజేస్తున్నామన్నారు.

బస్తీ దవాఖాన్లలో మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో, గాంధీ, ఉస్మానియా హాస్పిటళ్లపై రోగుల సంఖ్య తగ్గిందని, పేదలకు వైద్య సేవలు అందించే ప్రభుత్వ హాస్పిటళ్లపై కొంతమంది బురద జల్లుతున్నారని, రాజకీయ లబ్ధి కోసం ప్రజాప్రతినిధులే తప్పుడు ప్రచారం ద్వారా ప్రభుత్వ హాస్పిటళ్లపై నమ్మకం సన్నగిల్లేలా చేయడం దురదృష్టకరమని మండిపడ్డారు. ప్రైవేటు హాస్పిటళ్లకు లబ్ధి చేకూర్చే విధంగా ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని, సరియైన సమయంలో మరోసారి వారికి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ఇలాంటి కుట్రపూరిత చర్యలు డాక్టర్లు, సిబ్బంది మనోధైర్యాన్ని దెబ్బతీయలేవని, బస్తీ దవాఖాన్లలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా మా ప్రయత్నం చేస్తున్నామని దామోదర పేర్కొన్నారు..

# దేశ రాజధాని ఢిల్లీ లో రోజురోజుకీ క్షీణిస్తోన్న వాయు కాలుష్యం

**హైదరాబాద్ పెన్ పవర్:** బీదేశ రాజధాని ఢిల్లీ లో వాయు కాలుష్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. దీపావళి అనంతరం గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం దీపావళి అనంతరం రెండు రోజుల తర్వాత బుధవారం ఉదయం ఢిల్లీలో వాయు కాలుష్యం అధ్వాన స్థితికి చేరింది. ఏకంగా ఏక్యూఐ లెవెల్స్ 345గా నమోదయ్యాయి. ఉదయం 6:15 గంటల సమయంలో అశోక్ విహార్, బవానా, దిల్షాద్ గార్డెన్ ప్రాంతాల్లో ఏక్యూఐ 380గా నమోదైంది. డీటీయూ, ఎయిర్‌పోర్ట్, లోధి రోడ్డు సహా ఇతర ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువగానే నమోదైంది. మరోవైపు రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ కమ్మేసింది. దీంతో విజిబిలిటీ కూడా పడిపోయింది. ముందు వెళు_న్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి. ఫలితంగా రాజధాని వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుప్రీంకోర్టు విధించిన మూడు గంటల పరిమితిని ఉల్లంఘించి చాలా మంది ప్రజలు టపాసులు కాల్చడంతో మంగళవారం ఢిల్లీలోని రెడ్ జోన్‌లో వాయు నాణ్యత చాలా తక్కువ (వెరీ పూర్) స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి బులెటిన్ ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటలకు వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 352 పాయింట్లుగా నమోదైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితి కంటే ఇది 15 రెట్లు ఎక్కువ. ఈ నెల 20న ఏక్యూఐ 345 పాయింట్లుగా నమోదైంది. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ( 0–100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, AQI 100–200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక AQI 200–300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, AQI 300–400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, AQI 400–500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు.

## అధ్వాన్న పరిస్థితిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల రోడ్లు

**హైదరాబాద్ పెన్ పవర్:** బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ చైర్మన్ డా,, సీహెచ్ విజయ మోహనరావు పేర్కొన్నారు. నేషనల్ ఎస్ టీ రైట్స్ చీఫ్ దిలీప్ కుమారుడు అధ్యక్షతన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్య గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసామాన్యులు, రైతులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులు పడుతున్న అగచాట్లు,ఏజెన్సీ ప్రాంతములో బ్రతుకుతున్న గిరిజనులు, దళితులు, ఆయా సామాజిక వర్గం ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న ప్రయాణములు అగచాట్లు అంతా ఇంత కాదన్నారు. రోడ్లు పెద్ద పెద్ద గుంతలు కలిగి తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసారు. వైద్యం కోసం, ఉద్యోగం, ఇంటర్వ్యూ, పాఠశాలలకు, కళాశాలలకు సమయానికి వెళ్లలేక సతమతమౌతున్న ప్రజల కష్టములు అంతా ఇంత కాదని, దీనికి తోడు వరదలు, గోదావరి ముంపు వలన తీవ్రమైన కష్టములు, ప్రతి రోజు ఇసుక లారీలు సుమారు 400 నుండి 500 అధిక లోడ్ తో నడవటం వలన రోడ్లు తీవ్రముగా దెబ్బతిని, ప్రజలు పడుతున్న కష్టములు భగవంతునికి ముడుతున్నాయని అన్నారు. ప్రభుత్వం, రోడ్లు రవాణా మంత్రిత్వ శాఖలు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. గోదావరి ముంపునకు, వర్షానికి తూరుబాక బ్రిడ్జి వద్ద రిపేర్ వలన వాహనాలు సైడ్ రోడ్ కు దిగి

వెళ్తుంటే కూరుకు పోవుట వలన ములకపాడు నుండి ప్రయాణించి భద్రాచలం వెళ్ళటానికి సుమారు 3, 4 గంటల సమయం పడుతుంది. ప్రజలు పడుతున్న కష్టములు ప్రభుత్వం గ్రహించి తగిన మరమ్మతులు చేయవలసినదిగా ఇంటర్నేషనల్ హ్యూమెన్ రైట్స్ కోరుతుందన్నారు. చీఫ్ అడ్వైసర్, వైస్ ప్రసిడెంట్ యేసుజీవం, డిస్ట్రిక్ట్ కోర్డినేటర్స్ పెద్దపుడి కనకరాజు, జి చిరంజీవి, ప్రసిడెంట్ కొర్ర బాబురావు, సెక్రెటరీ తన్నీరు, కృష్ణ, జాయింట్ సెక్రెటరీ తెల్లం శ్రీనివాసు, ట్రేస్రీర్ మేకల, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణంపై



ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవాలని, ఇందుకు సంబంధించి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతానికి వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు, జిహెచ్ఎంసి, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులతో వెంటనే ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యాక అక్కడి బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల నిర్మాణానికి సంబంధించి ప్రతి నిర్మాణానికి ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిర్మాణాలపై 24%ఇ%7 ఆ అధికారి పర్యవేక్షించేలా పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించాలని చెప్పారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు.

## ఉగాండా రాజధాని కంపాలలో ఘోర రోడ్డు ప్రమాదం:63 మంది మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉగాండా రాజధాని కంపాలలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గులు రోడ్డుపై పలు వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 63 మంది మృత్యువాత పడ్డారు. మంగళవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గులు హైవేపై ఓ బస్సు డ్రైవర్ లారీని ఓవర్ టేక్ చేస్తూ.. ఎదురుగా వస్తున్న మరో బస్సును ఢీకొంది. వెంటనే డ్రైవర్ బస్సును మరో వైపునకు తిప్పడంతో పక్కన.. ఎదురుగా వస్తున్న రెండు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో నియంత్రణ కోల్పోయి పలు వాహనాలు వరుసగా ఢీకొని బోల్తా పడ్డాయి. ప్రమాదంలో మరణించిన మృతదేహాలను పోస్ట్‌మార్టంకు, గాయపడినవారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. బాధ్యతలను అప్పగించాలని చెప్పారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు.

## రాజన్న దర్శనాలను నిలిపివేసిన ఆలయ అధికారులు

**హైదరాబాద్ పెన్ పవర్:**రాజన్న దర్శనాలను ఆలయ అధికారులు నిలిపివేశారు. కార్తీక మాసం కావడంతో రాజన్న సన్నిధికి మొక్కులు చెల్లించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అయితే ఉదయం నుండి స్వామివారికి మొక్కులు చెల్లించుకునే క్రమంలో తలనీలాలు సమర్పించుకొని దర్శనానికి రాగా బంద్ చేసినట్లుగా భద్రతా సిబ్బంది వెల్లడించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు అదిలాబాద్, నిజామా బాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చాలా ప్రాంతాల నుంచి వచ్చామని భక్తులు వెల్లడించారు. ఉదయం స్వామివారికి అభిషేకం చేసుకునే భక్తులకు మాత్రం అనుమతినివ్వగా భక్తుల సంఖ్య పెరిగిపోతుండడంతో ఆలయంలో రేకుల షెడ్డు తొలగించే పనుల్లో భా గంగా బంద్ చేసినట్లుగా ఆలయ అధికారులు వెల్లడించారు.

## డా. పి.సి. రాయులు ఆధ్వర్యంలో ఘనంగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా 61వ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర హెూం శాఖ, కేంద్ర కో-ఆపరేషన్ శాఖ మంత్రి అమిత్ షా 61వ జన్మదిన వేడుకలు ఈరోజు స్థానిక గాంధీ రోడ్‌లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి.

కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డా. పి.సి. రాయులు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ లీగల్ అడ్వైజర్ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సందేశం, సేవా కార్యక్రమం ముందుగా, అజయ్ కుమార్ మరియు ట్రస్ట్ చైర్మన్ సమక్షంలో కేక్ కట్ చేసి, స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఆ తరువాత, 1000 మంది స్థానిక పేద ప్రజలకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి అజయ్ కుమార్ మాట్లాడుతూ, అమిత్ షా రాజకీయ ప్రస్థానం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%=ూా%) ద్వారా ప్రారంభమైందని, ఆయన అతి చిన్న వయసులోనే కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా సేవలందించారని గుర్తుచేశారు. 2014లో కేంద్ర కో-ఆపరేటివ్ శాఖ మంత్రిగా, 2019 నుంచి కేంద్ర హెూం శాఖ మంత్రిగా దేశానికి విశేష సేవలు అందిస్తూ, దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఆయన ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. అమిత్ షా జన్మదిన వేడుకల్లో పాల్గొని పేద ప్రజలకు అన్నదానం చేయడం పట్ల తాను సంతోషం వ్యక్తం చేశారు.ప్రగతికి అండగా అమిత్ షాకార్యక్రమానికి అధ్యక్షత వహించిన కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డా. పి.సి. రాయులు మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దేశ ప్రగతికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలోని అనేక సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ, ప్రభుత్వానికి అండదండగా నిలబడుతూ, దేశ ప్రజల కోసం నిరంతర సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అమిత్ షా 61వ జన్మదిన వేడుకలు కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతిలో జరుపుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.గత 20 సంవత్సరాలుగా తమ ట్రస్ట్ పేద, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తోందని, ఈరోజు 1000 మంది పేద ప్రజలకు అన్నదాన వితరణ చేయడం సంతృప్తికరంగా ఉందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బండి మధుసూదన రెడ్డి, కార్యాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**

**హైదరాబాద్ పెన్ పవర్:**పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని మరియు ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలకు బాసటగా ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 51 (51చెక్కుల) మంది లబ్ధిదారులకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రూ. 42,34,920/- (నలభై రెండు లక్షల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల ఇరవై రూపాయలు) రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఇప్పటి వరకు 360 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా రూ. 3,80,31,487/-(మూడు కోట్ల యనబై లక్షల ముప్పై ఒక్క వేయి నాలుగు వందల యనబై ఏడు) రూపాయలు చెక్కుల రూపంలో యరపతినేని శ్రీనివాసరావు అందజేశారు.

# మావోయిస్టు ల లొంగుబాటు కీలకమైనప్పటికీ,అది తాత్కాలికమే

- దోపిడి వ్యవస్థ ఉన్నంత వరకు,ప్రజాతిరుగుబట్లు ఉంటూనే ఉంటాయి
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ , విప్లవ ప్రతి ఘాతక,సైనిక ఆపరేషన్ కగర్ దాడులను ఖండించండి
- సిపిఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు



**హైదరాబాద్ పెన్ పవర్:**

అమరుల త్యాగాలను ఎత్తి పట్టండి బీజేపీ, ఆర్ఎస్ఎస్ , విప్లవ ప్రతి ఘాతక,సైనిక ఆపరేషన్ కగర్ దాడులను ఖండించాలని సిపిఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు. కేంద్రం లో బీజేపీ,ఆర్ఎస్ఎస్ ,బ్రాహ్మణీయ,మనువాద,దళారీ పెట్టుబడి దారుల విష వలయంలో,ఆపరేషన్ కగర్ అష్ట ద్రిగ్భందంలో దేశ మూలనివాసుల జీవితాలు చిన్న బిన్నం అవుతున్నాయిభూమి పుత్రులైన అడవి బిడ్డలను అడవి నుండి గెంటి వెయ్యడం అంటే అడివిలో ఉన్న ఖనిజ సంపదను దోసుకోవడం, అందుకు మావోయిస్ట్ లు అడ్డు ఉన్నారని వర్ని డెడ్లైన్ పెట్టే ఆపరేషన్ కగర్ కొనసాగిస్తున్న బీజేపీ,ఆర్ఎస్ఎస్,సామ్రాజ్య వాద దోపిడి సంస్థలు ,అందులో మావోయిస్టు ల లొంగుబాటు కీలకమైనప్పటికీ,అది తాత్కాలికమే అవుతుంది,దోపిడి వ్యవస్థ ఉన్నంత వరకు,ప్రజాతిరుగుబట్లు ఉంటూనే ఉంటాయన్నారు., ఈ పోరాటాలు ఏ రూపమైన తీసుకోవచ్చు ,ఇటీవల నేపాల్ యువత తిరుగుబాటు,కేంద్రం లోని బీజేపీ ఆర్ఎస్ఎస్,నిత్యం దళితులు,ముసింలు,క్రిస్టియన్,ఆదివాసీలు,దేశ మూలనివాసీల మీద దాడులు చేస్తూనే ఉన్నాయి,వీటికి తోడు దేశ ,విదేశీ,బహుళజాతి కంపెనీలు దేశ సంపదను దోసుకుంటున్నారు,దీనికి సజీవ సాక్ష్యం కేంద్రంలోని బీజేపీ యే, దేశంలో, దరిద్రం,నిరుద్యోగం,ఆకలిచవులు,వివక్షత మితిమీరి పోయాయి,రాజ్యాంగంలో రాసుకున్న కనీస మౌలిక హక్కులైన కూడా,గూడు,విద్య,వైద్యం,ఉపాధి,కల్పించలేనిఅ సమర్థత పాలనలో ప్రజలు మగ్గిపోతున్నారన్నారు.మావోయిస్టు లొంగుబట్లు కోట్లాది పీడిత ప్రజల ఆశలపై నీళ్ళు చల్లడమేనని,మావోయిస్టు లొంగుబాటు వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నాం కానీ,తుపాకీ గొట్టం ద్వారానే పీడితుల రాజ్యం నిర్మిస్తామని, పార్టీ,ప్రజల ఆయుధాలను ,ప్రజల సొత్తును ప్రజలకివకుండా,అన్నల దుస్తులు ధరించి, ప్రజల ఆయుధాలను రాజ్యానికి ఇవ్వడం ఏమిటి?,భారత రాజ్యాంగమే పనికి రానిది ఇది కేవలం పెట్టుబడి దార్ల విష పిటిక అన్న వారు ,నేడు అన్నల డ్రెస్ లో ఉండి, రాజ్యాంగా పుస్తకాలను పుచ్చుకోవడం ఏమిటి ఈ 40 సంవత్సరాలు, మీతో ఎంతో మంది కామ్రేడ్,తోటి విప్లవ సంస్థలు,ప్రగతిశీల అభ్యుదయ,కవులు,రచయితలకు, అన్యోన్య త్యాగాల బాటలో ప్రయాణిస్తూ నేలకొరిగిన అమర వీరుల కుటు%శీ% బలకు మీరు సమాధానం చెప్పాలి, చరిత్ర నిర్మాతలు ప్రజలే,అంతిమవిజయం ప్రజలే కావున మీరు ఎవరి పక్షము తెలుపాలని సీపీఐ ( ఎమ్ ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ కోరడమైనది

# అతివృష్టి కారణంగా దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**

అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎమ్. వీరన్న లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు సమావేశం సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఉల్లి, పత్తి, కందులు, ఆముదము, టమోటా తదితర పంటలు సాగు చేస్తే అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. దాదాపు ఒక ఎకరాకు 60వేల నుండి 90 వేల వరకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధిక వర్షాల కారణంగా






నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలని కోరారు. మండల రైతాంగం అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయారని ప్రతి రైతుకు పరిహారంగా ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా శుక్రవారం నాడు మండలంలోని అన్ని సచివాలయ కార్యదర్శులకు రైతులతో కలిసి వినతి పత్రాలు అందించాలని, అలాగే సోమవారం నాడు అన్ని రాజకీయ పార్టీలకతీతంగా రైతులతో కలిసి భారీ ర్యాలీ అనంతరం వ్యవసాయ కార్యాలయం మరియు తాసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. కావున రైతుల కోసం జరిగే ఈ ఆందోళన కార్యక్రమాలలో అధిక సంఖ్యలో రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై.శేఖర్, రషీద్, కె.భాస్కర్, గిడ్డయ్య,బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**సిద్దిపేట పెన్ పవర్:** తొగుట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. అందరూ సమయానికి వస్తున్నారా ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సరిపడినన్ని మందులు, ల్యాబ్ లో పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఆయుష్ కేంద్రంలో యునాని వైద్యం సేవలు పిఎచ్ సి పరిధిలోని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని యునాని వైద్యురాలిని ఆదేశించారు. మధ్య వయస్సు, వృద్ధులకు యునాని వైద్యం చాలా శ్రేష్టమైనదని తెలిపారు. కలెక్టర్ తనకి కాలి మడమ నొప్పి వస్తుందని యునాని వైద్యురాలికి తెలపగా హబ్బే జోగ్రజ్ గోగుల్ మాత్రలు రోజు రెండు చొప్పున ఉదయం సాయంత్రం కొంచెం వేడి నీటితో వేసుకుంటే తగ్గుతుందని యునాని వైద్యురాలు కలెక్టర్ కి తెలిపారు.

## బెలుము గుహల వద్ద రెండు లారీలు డి డ్రైవర్ కు తీవ్ర గాయాలు...

**హైదరాబాద్ పెన్ పవర్:**కొలిమిగుండ్ల మండలంలోని బెలుము గుహల వద్ద బుధవారం నాడు రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ రాజేశ్వర్ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాద వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. లారీ డ్రైవర్ మద్యం సేవించి వేగంగా రావడం వల్ల ఈ రోడ్డు ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

## నేడు శ్రీ కోదండరామ పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే కేతి శాంబాబు.**

**హైదరాబాద్ పెన్ పవర్:**తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లె గ్రామ సరిహద్దులలో వెలసిన బోడకొండ శ్రీ తిమ్మప్ప స్వామి,శ్రీ పకీరప్ప స్వామి పుణ్యక్షేత్రం నందు 50 లక్షల పైగా నిధులతో దాత శింగంశెట్టి గురునాథ్ నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ఈనెల 23వ తేదీ,గురువారం రోజున ప్రారంభిస్తున్నట్లు శింగంశెట్టి గురునాథ్, అప్పా ప్రభాకర్,ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్ లు తెలియజేశారు.బుధవారం రోజున వారు మాట్లాడుతూ 110 సంవత్సరాల వయసు గల హిమాలయ యోగి శ్రీశ్రీశ్రీ స్వామి సదానందగిరి మహారాజ్ స్వర్ణ హస్తములతో శ్రీ కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ పిరమిడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబు హాజరవుతారని వారు తెలియజేశారు. పిరమిడ్ నందు చేసే ధ్యానం వలన ఎన్నో లాభాలు ఉన్నాయని వారు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని వారు తెలియజేశారు. ధ్యానాన్ని అలవర్చుకోవడం ద్వారా మనుషులలో కలిగే ఆందోళన,భయం, విసుగు,దుఃఖము,నిరాశ మరియు మూఢనమ్మకాలు వంటివి తొలగిపోతాయని వారు తెలియజేశారు. బోడబండ పుణ్యక్షేత్రం నందు 23వ తేదీన జరిగే శ్రీ కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిర ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.పిరమిడ్ ప్రారంభోత్సవం రోజున కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు, కూటమి ప్రభుత్వ నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దాత శింగంశెట్టి గురునాథ్, అప్పా ప్రభాకర్,ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్ లు తెలియజేశారు.

# మౌళిక వసతుల అభివృద్ధికి రూ 303 కోట్లు

**సికింద్రాబాద్.. పెన్ పవర్:**ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ శాఖ భూముల భూ బదలాయింపులో భాగంగా కంటోన్మెంట్ కు కేటాయించిన 303 కోట్ల రూపాయలను మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించాలని కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో నిర్ణయించినట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఎంపీ ఈటెల స్పష్టం చేశారు. ఇటీవల కంటోన్మెంట్ బోర్డు సమావేశాన్ని బహిష్కరించిన ఎంపీ ఈటెల ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు ఈరోజు జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా 303 కోట్ల రూపాయలు తీసుకువచ్చిన ఘనత తమదేనంటూ బిజెపి నాయకులు కంటోన్మెంట్ బోర్డు కార్యాలయ ఆవరణలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతంలో దీర్ఘకాలికంగా ఉన్న సివరేజ్, డ్రైనేజ్, తాగునీటి సమస్యలతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించేందుకు నిధులను సక్రమంగా వినియోగించాలని కోరారు.కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ గతంలో ఎంపీగా పనిచేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి ఫలితంగానే 303 కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. కంటోన్మెంట్లోని కనీస వసతుల కల్పనతోపాటు ఇతర సమస్యలను తీర్చేందుకు ఈ నిధులను వినియోగించాల్సిన అవసరం ఉందని అన్నారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం ఈ నిధులను వినియోగించి దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. కంటోన్మెంట్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను ప్రజలు అధికారులకు విన్నవించుకునేందుకు తగిన సమయం ఇవ్వాలని బోటు సమావేశంలో కోరినట్లు ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా, ఈటెల రాజేందర్ ఎంపీగా గెలవకముందే ఎలివేటెడ్ కారిడార్లు, భూ బదలాయింపు జరిగాయని అన్నారు. 303 కోట్ల రూపాయలు కంటోన్మెంట్ బోర్డు ఖాతాలో జమ కావడంలో అప్పటి మల్కాజ్ గిరి ఎంపీ ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఈవోలు అజిత్ రెడ్డి, మధుకర్ నాయక్ ల కృషే అని ఆయన అన్నారు.

# ఆర్థిక, ఎగుమతులు, స్థిరమైన అభివృద్ధి రంగాలలో దూసుకుపోతున్న సింప్లీజిత్ గ్రూప్

**హైదరాబాద్, అక్టోబర్ 22 పెన్ పవర్:** ఆర్థిక, ఎగుమతులు, స్థిరమైన అభివృద్ధి రంగాలలో బలమైన స్థానం కలిగిన విభిన్న వ్యాపార సంస్థ సింప్లీజిత్ గ్రూప్, తన 14వ కార్యకాలంలో ఒక కీలక వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సంస్థ, రియల్ ఎస్టేట్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లోకి ప్రవేశిస్తూ, అరేబియన్ కన్స్ట్రక్షన్ కంపెనీ ఇండియాలో మెజారిటీ వాటాను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది.ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు రియల్ ఎస్టేట్ రంగంలో ఏసిసి ఇండియా విశ్వసనీయమైన పేరు, అత్యున్నత నాణ్యత గల హై-రైజ్ మరియు ల్యాండ్‌మార్క్ నిర్మాణ ప్రాజెక్టులలో ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉంది.ఈ వ్యూహాత్మక పెట్టుబడి సింప్లీజిత్ గ్రూప్ యొక్క రియల్ ఎస్టేట్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో అధికారిక ప్రవేశానికి సంకేతం. ఇది ఆవిష్కరణ, ఆర్థిక నైపుణ్యం, మరియు స్థిరమైన అభివృద్ధి ఆధారంగా విస్తరణ దిశగా కొత్త దశను ప్రారంభిస్తుంది. గ్రూప్ యొక్క ఇంజనీరింగ్ ప్రతిభను, సింప్లీజిత్ గ్రూప్ యొక్క ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ మరియు వ్యూహాత్మక ఫండింగ్ సామర్థ్యాలను కలిపి, ఈ భాగస్వామ్యం ప్రపంచ ప్రమాణాలతో కూడిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మధ్యప్రాచ్యంలోని ప్రముఖ ఫ్యామిలీ ఆఫీసులు మరియు అంతర్జాతీయ ఇన్వెస్టర్లతో ఉన్న బలమైన సంబంధాల ద్వారా, విస్తరణకు అవసరమైన వృద్ధిని సింప్లీజిత్ సమకూర్చనుంది.అరేబియన్ కన్స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ అనీ రే ఈ అభివృద్ధి పట్ల మాట్లాడుతూ ౦ "సింప్లీజిత్ గ్రూప్ యొక్క స్పష్టమైన దృష్టి మరియు విస్తరణ దిశగా చూపిన సిద్ధత ఈ భాగస్వామ్యానికి బలమైన పునాది. ఇండియా వృద్ధికి ఇది కొత్త అధ్యాయం అవుతుంది. కలిసి, మేము ప్రపంచ అనుభవాన్ని, స్థానిక అవగాహనను కలిపిన సమగ్ర రియల్ ఎస్టేట్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పరిష్కారాలను అందించబోతున్నట్లు తెలిపారు. అనంతరం సింప్లీజిత్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అభిజిత్ జయంతి మాట్లాడుతూ సింప్లీజిత్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అభిజిత్ జయంతి మాట్లాడుతూ "ఏసిసి గ్రూప్‌తో భాగస్వామ్యం మా విస్తరణ దృష్టిని మరింత బలపరుస్తోంది. మా ఆర్థిక బలం మరియు ఏసిసి యొక్క ఆర్కిటెక్చరల్ ప్రతిభను సమన్వయం చేస్తూ, భారత రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త ప్రమాణాలను సృష్టించాలనుకుంటున్నామన్నారు.ఇది కేవలం ఆర్థిక కొనుగోలు కాదు ౦ విజన్, సామర్థ్యం, సంస్కృతి సమన్వయానికి సంకేతం. 14వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ సమయంలో, మేము ఆవిష్కరణ, స్థిరత్వం, మరియు ప్రతిభతో నిండిన కొత్త దశను ప్రారంభిస్తున్నాం. శ్రీ అనీ రే గారి నాయకత్వంలో, భారత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వృద్ధి కథలో భాగస్వాములవుతున్నట్లు చెప్పారు.

# రేవంత్ రెడ్డి పాలన అంతా సగం సగం అంతా ఆగం ఆగం

**సిద్దిపేట పెన్ పవర్:** సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో వద్ద కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు.మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో ఆలస్యం చేయడం జరిగింది. ఇప్పటికే సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో 14 వేల క్వింటాళ్ల మక్కలు దళారుల పాలయింది. కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల మక్కల రైతులు మద్దతు ధర కంటే తక్కువకు 1600 రూపాయలకు దళారులకు అమ్ముకోవడం జరిగిందని అన్నారు.ప్రతి ఎకరాకు కేవలం 18 క్వింటాళ్ళు మాత్రమే కొంటామని ప్రభుత్వం కొత్త నిబంధన పెట్టడం దుర్మార్గం. రైతు 25 నుంచి 30 క్వింటాళ్ల మక్కలు పండిస్తే 18 క్వింటాలు మాత్రమే ప్రభుత్వం కొంటా అంటే మిగతాది దళారుల పాలవుతుంది. పండిన పంట అంతా కొంటాం. కొని బోనస్ ఇస్తామన్న రేవంత్ రెడ్డి



ఎందుకు కోతలు పెడుతున్నారు. ప్రతి గింజకు మద్దతు ధర ఇచ్చుకుంటా అని, ప్రతి పంటకు బోనసిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం జాడ లేదు. కొనుగోలు కేంద్రాలను కూడా అడగంగా అడగంగా అరిగోసపెట్టి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వం. మక్కలు కొనుగోలు మీద పెట్టిన నియంత్రణను ఎత్తివేయాలని, పండించిన మక్క పంటను పూర్తిగా కొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రుణమాఫీ చేస్తానని సగం చేసి సగం ఎగ్గొట్టిండ్రు. రైతుబంధు ఇస్తా అని రెండు పంటలకు ఇచ్చి రెండు పంటలకు కోత పెట్టిండ్రు. బోనస్ కూడా ఒక పంటకు ఇచ్చి ఒక పంటకు ఎగ్గొట్టింది కాంగ్రెస్ పార్టీ. రేవంత్ రెడ్డి పాలన అంతా సగం సగం అంతా ఆగం ఆగం. మిగిలిన రుణమాఫీని ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలి. అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి. పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.